# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 25 | జూన్ | 2025 పేజీలు 6


## అవగాహన కోసమే వీడియో కాన్ఫరెన్స్



నిజామాబాద్ రూరల్, ప్రజాజ్యోతి, జూన్ 24 :రైతులకు అన్ని విధాలుగా అవగాహన కలిగించేందుకే రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ లను అనుసంధానం చేశామని రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ అన్నారు. నిజామాబాద్ రూరల్ మండలం గుండారం గ్రామంలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో 1031 రైతు వేదికల కు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానము ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గడుగు గంగాధర్ మాట్లాడుతూ రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ కిరణ్, నిజామాబాద్ ఆర్డిఓ రాజేందర్, ఏ వో హిర, గుండారం సొసైటీ చైర్మన్ దాసరి శ్రీధర్ అధికారులు రైతులు పాల్గొన్నారు





# అట్టహాసంగా రైతు విజయోత్సవం

3

# ఎల్లారెడ్డిలో బస్ డిపో





## మంజూరుకు కృషి చేస్తా..!

6



ఎన్నో ఆర్థిక ఇబ్బందులున్నా...ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతను ఇస్తాం..

ఎల్లారెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యేలు మదన్ మోహన్ రావు, లక్ష్మీకాంతరావులతో కలిసి ఆర్టీసీ బస్టాండ్ ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్





## ఆగస్టు 15 లోపు భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

4



# సరిపడా ఎరువులు, విత్తనాలు

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

**ఎరువులు, విత్తన పంపిణీ కేంద్రం ఆకస్మిక తనిఖీ**



నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజాజ్యోతి, జూన్ 24 : ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి జిల్లాలో పంటల సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. డిచ్పల్లి మండల కేంద్రంలోని ఎరువులు, విత్తన విక్రయ కేంద్రమైన గ్రోమోర్ సెంటర్ ను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్, ఇన్వాయిస్ బుక్, బిల్ బుక్ లను, విత్తన బస్తాలపై లాట్ నంబర్, ఎం.ఆర్.పీ ధర, బ్యాచ్ నెంబర్, గడువు తేదీ తదితర వివరాలను పరిశీలించారు. ఎరువులు, విత్తన అమ్మకాలకు తగిన అనుమతులు పొందిన పత్రాలను పరిశీలించి, కేంద్రం నిర్వాహకులకు పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజువారీగా ఎంత పరిమాణంలో ఎరువుల విక్రయాలు జరుగుతున్నాయి, ఎన్ని రోజులకు ఒకసారి స్టాక్ వస్తోంది అని కలెక్టర్ ఆరా తీశారు. స్టాక్ రిజిస్టర్ లో, ఈ-పాస్ నమోదు వివరాలలో తేడా ఉండకూడదని అన్నారు. కాగా, జిల్లాలో జూన్, జూలై నెలలకు సరిపడా ఎరువులు, విత్తనాల నిల్వలు అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా కొరత నెలకొనకుండా రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. అన్ని ఎరువులు, విత్తన విక్రయ దుకాణాలలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని అన్నారు. నకిలీ, నాసిరకం విత్తనాలు, ఎరువుల కారణంగా ఎక్కడ కూడా ఏ ఒక్క రైతు నష్టపోకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని అన్నారు. నకిలీ ఎరువులు, విత్తన విక్రయాలను ఎంతమాత్రం ఉపేక్షించబోమని, రైతులను నష్టపరిచే చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వీరాస్వామి, తహసీల్దార్ సతీష్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారిణి సుధా మాధురి తదితరులు ఉన్నారు.

## నర్సరీల నిర్వహణపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

**నడిపల్లి సెంట్రల్ నర్సరీ తనిఖీ**

నిజామాబాద్ రూరల్, ప్రజాజ్యోతి, జూన్ 24 : వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన నర్సరీల నిర్వహణపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. డిచ్పల్లి మండలం నడిపల్లిలో నిర్వహిస్తున్న సెంట్రల్ నర్సరీని కలెక్టర్ మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ రకాల మొక్కల పెంపకం తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మొలకెత్తిన మొక్కల శాతం ఎంత, ఎన్ని మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కోసం మూడు మీటర్ల వరకు ఎత్తు కలిగిన పెద్ద సైజు మొక్కలను అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. నర్సరీల నిర్వహణ, మొక్కలు నాటి వాటిని సంరక్షించే చర్యలను పక్కాగా చేపడుతూ, ఉపాధి హామీ కూలీలను, గ్రామ పంచాయతీలను భాగస్వాములను చేయాలని సూచించారు. తద్వారా నాటిన మొక్కలు ఎక్కువ శాతం బతుకుతాయని, కూలీలకు గిట్టుబాటు వేతనాలు లభించడంతో పాటు గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూరేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈసారి 51.49 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నందున, ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. వనమహోత్సవం లక్ష్యానికి అనుగుణంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని అన్నారు. నర్సరీలలో మొలకెత్తని విత్తనాల స్థానంలో ఇతర మొక్కలు పెంచాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అంకితభావంతో కృషి చేయాలని అన్నారు. యానంపల్లి సహకార సంఘం గిడ్డంగి సందర్శన..అంతకుముందు కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి యానంపల్లి సహకార సంఘం గిడ్డంగిని సందర్శించారు. గోడౌన్ లో నిలువ ఉన్న ఎరువులను పరిశీలించి, స్టాక్ రిజిస్టర్, ఈ.పాస్ వివరాలతో సరిపోయాయా అని తనిఖీ చేశారు. అన్ని వివరాలు, స్టాక్ సక్రమంగా ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో ప్రస్తుత వానాకాలం పంట సాగు కోసం సరిపడా యూరియా, ఇతర ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఎరువులు, విత్తనాల విషయంలో ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో తగు చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఈ మేరకు జిల్లాకు సరిపడా ఎరువులు కేటాయించారని, ఇంకనూ అవసరమైన మేరకు ఎరువుల నిల్వలు సమకూర్చుకునేందుకు జిల్లా యంత్రాంగం సమాయత్తంగా ఉందన్నారు. ఎరువుల విషయంలో రైతులు ఆందోళనకు గురి కావద్దని కలెక్టర్ భరోసా కల్పించారు. ఈ మేరకు రైతులలో నమ్మకం కలిగించాలని స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండండి

**తహసీల్దార్ ప్రసాద్.**

కమ్మర్ పల్లి జూన్ 24,ప్రజా జ్యోతి. ప్రస్తుతం వానాకాలం లో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని కమ్మర్పల్లి తాసిల్దార్ ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి అధికారుల అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన ప్రసంగించారు.ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటించాలని గ్రామంలో అన్ని మంచినీటి ట్యాంకులను నెలకు మూడుసార్లు తప్పనిసరిగా శుభ్రం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఎంపీడీవో రాజ శ్రీనివాస్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు నీటి సరఫరా వ్యవస్థ పై దృష్టి పెట్టాలని ఎక్కడైనా లీకేజీలు ఏర్పడితే తక్షణమే సంబంధిత శాఖల సహకారంతో మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మాట్లాడుతూ దోమల వల్లనే 90% సీజనల్ వ్యాధులు వ్యాపిస్తాయని, దోమలు ఈగలు వ్యాప్తి చెందకుండా నీటి నిల్వ ప్రదేశాలపై దృష్టి సారించాలని అన్నారు. మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధులు రాత్రి పూట కుట్టే దోమల వల్ల వ్యాప్తి చెందుతాయని, డెంగ్యూ వ్యాధి పగటిపూట కొట్టే దోమల వల్ల వ్యాప్తి చెందుతాయని అన్నారు. దోమల నివారణకు నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని మురికి గుంతలలో ఆయిల్ బంతులను వేయాలని అన్నారు. ప్రజలు దోమతెరలను వాడాలని దోమల నుంచి సురక్షితంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మర్పల్లి మండల వైద్య అధికారి నరసింహ స్వామి, చౌటుపల్లి వైద్యాధికారిని స్పందన, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, మిషన్ భగీరథ ఏఈ, ఎంపీఓ, ఐకెపి ఎపియం కుంట గంగాధర్, ఉపాధి హామీ ఏపిఓ విద్యానంద్, పంచాయతీ కార్యదర్శులు సంధ్య, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు





### ఆకస్మికంగా తనిఖీ

బాల్కొండ ఆర్ సి జూన్ 24 ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లాభీంగల్ మున్సిపాలిటీలో పలు బేకరీ లను ఆకస్మికముగా తనిఖీ చేయడం జరిగింది. అందులో భాగముగా పరిసరప్రాంతాలను శుభ్రముగా ఉంచుకొనియెడల వారికి జరిమానా విధించడం జరిగింది. పట్టణ దుకాణదారులకు మరియు హోటల్స్, బేకరీ షాప్ యజమానుల వారికి తెలియజేయునది ఏమనగా పరిసరప్రాంతాలను శుభ్రముగా ఉంచుకొనియెడల మరియు ప్లాస్టిక్ కవర్ వాడినచో మున్సిపల్ చట్టం-2019 ప్రకారం జరిమానా విధించి చర్యలు తీసుకొనబడును, 100 రోజుల కార్యాచరణలో భాగముగా 8వ వార్డులో శానిటేషన్ పనులను పర్యవేక్షించడం జరిగినది. అలాగే పట్టణములోని రాబోయే వర్షాకాలం దృష్ట్యా ప్రధాన రహదారుల వెంబడి నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించనైనది.



### ప్రతి రైతుకు రైతు భరోసా .. ఇదే ప్రభుత్వ లక్ష్యం

ఏర్గట్ల జూన్ 24 (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలో ప్రభుత్వం రైతు భరోసా పంట సాగు కొరకు రైతుల ఖాతాలో డబ్బులు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం జమ చేయడంతో రైతు వేదికలో సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్యమంత్రి రేవత్ రెడ్డి సందేశం తర్వాత ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఎకరముకు 12 వెయ్యిల చొప్పున 6 నెలలకు సగములో భాగముగా మొదటి పంటకు 6000/- రూపాయల చొప్పున సాగు భూమికి రైతులందరికీ డబ్బులు పడటంతో సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ మద్దతు ప్రకటిస్తూ రైతులు మోటార్ సైకిలు ర్యాలీ గ్రామంలో నిర్వహించి బస్టాండ్ వద్ద టపాకాయలు పేల్చి స్వీట్లు పంచుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చిత్ర పటాలకు పాలభిషేకం చేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలముగా నినాదాలు చేసిన మండల రైతులు. ఈ కార్యక్రమములో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శివన్నోళ్ల శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోమదేవరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేండ్ల రాజారెడ్డి, మండల రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్‌కు సన్మానం

నిజామాబాదు రూరల్ ఆర్ సి ప్రజాజ్యోతి న్యూస్నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ శ్రీ దిలీప్ కుమార్ నిజామాబాద్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల నూతన సంఘం నిజామాబాదు డిస్ట్రిక్ట్ పీఈటీ & పేట్ అసోసియేషన్ వైస్ చైర్మన్ బొబ్బిలి నర్సయ్యా అధ్యక్షులు నాంచారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువ, పుష్ప గుచ్ఛంతో సత్కరించి సంఘం డైరీ ని అందించడం జరిగిందిఈ కార్యక్రమంలో కార్యదర్శి రంగు కృష్ణంరాజు ట్రెజరర్ గణేష్ నిజాంబాద్ ప్రైవేట్ పి ఇ టీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అజ్మత్ ప్రశాంత్ పి ఇ టీ & పి డి అసోసియేషన్ ఉపాధ్యక్షులు నరేంద్రచారి కార్యదర్శులు ఈశ్వర్ శ్రీనివాస్ కృష్ణ మూర్తి యాకూబ్ అప్ప రావు లు పాల్గొన్నారు



## అక్రమంగా నల్లమట్టి తవ్వకం

బాల్కొండ జూన్ 24 ప్రజాజ్యోతి(రూరల్): జలాల్పూర్ శివారు లోని మిషన్ భగీరథ దగ్గరలో ఎస్సారెస్పీ ఫోర్షర్ వద్ద ఈరోజు ఉదయం ప్రభుత్వ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా రెండు జెసిబి లు ఒక ట్రాక్టర్ ద్వారా అక్రమంగా నల్ల మట్టిని తరలిస్తున్నారని కొత్త రవి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డివిజన్ వన్ డ్యామ్ సైట్ పోచంపాడు గారు ఇచ్చిన దరఖాస్తు మేరకు డి నరేష్ ఎస్సై బాల్కొండ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పరిశీలన

ఇందల్వాయి, ప్రజాజ్యోతి, జూన్ 24 : ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను మంగళవారం పరిశీలించారు.గ్రామంలో మంజూరైన ఇండ్ల లబ్ధిదారులు నాణ్యతతో ఇంటి నిర్మాణం పనులు చేయించుకోవాలన్నారు. అధికారులు లబ్ధిదారులకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు గృహ నిర్మాణాలను పర్యవేక్షించాలన్నారు. ఇందల్వాయి గ్రామంలో రానున్న రోజులలో అర్హులైన లబ్ధిదారులకు మరిన్ని ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే అభివృద్ధికి పునాది లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్ పిఎసిఎస్ చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు ఈర్ల మహేందర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎరుకల ప్రసాద్ కాంగ్రెస్ నాయకులు తుమ్మల గంగరాజు కెపి గంగారం, కడారి లక్ష్మణ్ కాశీరాం, ఆరేపల్లి దశరథ్ అమ్రీ బాయ్ లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.



## రెంజల్ తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

రెంజల్, జూన్ 24(ప్రజాజ్యోతి): రెంజల్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఆకస్మికంగాతనిఖీ చేసి రెవెన్యూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ వికాస్ మహాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని ఈనెల మూడవ తేదీ నుండి 16వ తేదీ వరకు వివిధ గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సమస్యతో కూడిన స్వీకరించిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు భూభారతి చట్టంలో నమోదు చేసి త్వరిత గతిన సమస్యలను పరిష్కరించాలని తహసిల్దార్ శ్రావణ్ కుమార్ ని ఆదేశించారు. రెవెన్యూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఏ ఒక్క రైతుకు సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవికుమార్, రాజు, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.




# అట్టహాసంగా రైతు విజయోత్సవం

నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజాజ్యోతి, జూన్ 24 :నిజామాబాద్ జిల్లాలో ఉత్సాహభరిత వాతావరణంలో రైతు విజయోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. వానాకాలం -- 2025 సీజన్ కు సంబంధించి ముందస్తు పంట పెట్టుబడి సాయం కింద రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలలో జమ చేసిన సందర్భంగా మంగళవారం రైతు సంబరాలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా రైతు వేదికల వద్దకు అన్నదాతలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఉత్సాహంగా ఈ సంబరాలలో పాల్గొన్నారు. రైతు భరోసా నిధులు తొమ్మిది రోజుల వ్యవధిలోనే పూర్తి స్థాయిలో బ్యాంకు ఖాతాలలో ప్రభుత్వం జమ చేయడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. రైతు వేదిక వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని ఎంతో ఆసక్తితో వీక్షించారు. డిచ్పల్లి మండలం యానంపల్లి రైతు వేదిక నుండి ఆదర్శ రైతులతో కలిసి కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వీరాస్వామి, మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్, మండల వ్యవసాయ అధికారిణి మాధురి, సొసైటీల చైర్మన్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# 'రైతు నేస్తం"దశాబ్దాల కల మురిసిన వేళ

**--తొమ్మిది రోజుల్లో 9,000 కోట్లు రైతుల ఖాతాల్లో జమ**

**-వ్యవసాయం దండగ కాదు పండగ-**

**రికార్డు స్థాయిలో నేరుగా రైతు ఖాతాలలో**

**-ప్రపంచం మొత్తం మన వైపే చూస్తోంది**

**-అభివృద్ధి ఇందిరమ్మ రాజ్యం తోనే సాధ్యం**



ఇందల్వాయి, ప్రజాజ్యోతి, జూన్ 24 : అరపెల్లి దశరథ్ ఎరుకల ప్రసాద్ అమ్రీ బాయ్ తెలంగాణ రాష్ట్రంలో మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతునేస్తం పై వీడియో కాన్ఫరెన్స్ ఉండడంతో ఇందల్వాయి రైతు వేదికలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.అనంతరం ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో "వ్యవసాయం దండుగ కాదు పండుగ" చేయాలన్న ఆలోచన మేరకు ఇందిరమ్మ రాజ్యంలో సోనియమ్మ నాయకత్వంలో నేడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాలతో రైతునేస్తం పథకాన్ని రైతుల ఖాతాలలో రికార్డు స్థాయిలో 9 రోజుల్లో పెట్టుబడి సాయంగా దాదాపు 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద నిధులు విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. అబివృద్ధి అంటేనే ఇందిరమ్మ రాజ్యమన్నారు.రానున్న రోజులలో రైతులకు అన్ని విధాల కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో పదేళ్లు పాలించినప్పటికీ రైతుల పట్ల చిన్నచూపు చూసిందన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికలలో ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానకే దక్కిందన్నారు.ప్రపంచం సైతం నేడు తెలంగాణ వైపు చూసేలా అబివృద్ధి జరుగుతుందన్నారు. నేడు ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని నేడు రాష్ట్ర ప్రభుత్వం పండుగ వాతావరణంలో మండల కేంద్రాల్లో మరియు వివిధ క్లస్టర్లలో ఉన్న రైతువేదికల ద్వారా "రైతు నేస్తం" కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.రైతు భరోసా విడుదలకు తొలిరోజున ఏవిధంగా రైతు వేదికల ద్వారా లక్షలాది రైతుల సమక్షంలో కార్యక్రమాలు జరిపినట్టుగానే చివరి చెల్లింపు జరగడంతో రైతులలో ఆనందం వ్యక్తం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజేందర్,ఐడిసీఎమ్ఎస్ చైర్మన్ తారచచంద్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్,పీఎసిఎస్ చైర్మన్ చింతలపల్లి గోపీ, గ్రామశాఖఅధ్యక్షులు ఈర్ల సహెంధర్,నాయకులు మాజీ వైస్ ఎంపిపి ముత్తన్న,కడారి, వీరయ్య,కేపీ గంగారం,ఎంపిడిఓ అనంతరావు,తహశీల్దార్,వెంకట్రావు, ఏవో శ్రీకాంత్,ఏఇవో ప్రకాష్ గౌడ్, పంచాయితీ కార్యదర్శి భరత్,అన్ని గ్రామాల తాజా మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

"రైతు నేస్తం"దశాబ్దాల కల మురిసిన వేళ..
తొమ్మిది రోజుల్లో 9,000 కోట్లు రైతుల ఖాతాల్లో జమ
వ్యవసాయం దండగ కాదు పండగ
రికార్డు స్థాయిలో నేరుగా రైతు ఖాతాలలో
అభివృద్ధి ఇందిరమ్మ రాజ్యం తోనే సాధ్యం
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్.



రెంజల్, జూన్ 24(ప్రజాజ్యోతి):రైతుల దశబ్దాల కల నెరవేరిన వేళ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షుడు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో క్షిరభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతునేస్తం పై వీడియో కాన్ఫరెన్స్ ఉండడంతో సాటాపూర్ రైతు వేదికలో సమీక్ష సమావేశానికి మండల తహసీల్దార్ శ్రావణ్ కుమార్ హాజరయ్యారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షుడు మోబిన్ ఖాన్ మాట్లాడుతూ తెలంగాణలో "వ్యవసాయం దండుగ కాదు పండుగ" చేయాలన్న ఆలోచన మేరకు ఇందిరమ్మ రాజ్యంలో సోనియమ్మ నాయకత్వంలో నేడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాలతో రైతునేస్తం పథకాన్ని రైతుల ఖాతాలలో రికార్డు స్థాయిలో 9 రోజుల్లో పెట్టుబడి సాయంగా దాదాపు 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద నిధులు విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. అబివృద్ధి అంటేనే ఇందిరమ్మ రాజ్యమన్నారు.రానున్న రోజులలో రైతులకు అన్ని విధాల కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికలలో ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానకే దక్కిందన్నారు.ప్రపంచం సైతం నేడు తెలంగాణ వైపు చూసేలా అబివృద్ధి జరుగుతుందన్నారు. నేడు ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని నేడు రాష్ట్ర ప్రభుత్వం పండుగ వాతావరణంలో మండల కేంద్రాల్లో మరియు వివిధ క్లస్టర్లలో ఉన్న రైతువేదికల ద్వారా "రైతు నేస్తం" కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.రైతు భరోసా విడుదలకు తొలిరోజున ఏవిధంగా రైతు వేదికల ద్వారా లక్షలాది రైతుల సమక్షంలో కార్యక్రమాలు జరిపినట్టుగానే చివరి చెల్లింపు జరగడంతో రైతులలో ఆనందం వ్యక్తం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జావిదోద్దిన్, మండల నాయకులు ధనుంజయ్,బాబు, నితిన్, రాజు, మహేష్ గౌడ్,నర్సన్న,అన్నిగ్రామాల తాజా మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల జోలికి వెళ్ళ వద్దు


బోధన్ జూన్ 24. (ప్రజాజ్యోతి)యువత మత్తు పదార్థాల జోలికి వెళ్ళి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఐసీడీఎస్ సూపర్వైజర్ విజయరాణి అన్నారు.నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలకేంద్రంలో గల రెసిడెన్షియల్ మహిళ కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగం – అక్రమ రవాణా అవగహన వారోత్సవాల సందర్భంగా డ్రగ్–రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత ముందడుగు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయుడు గంగా శంకర్, ఏ ఎస్ ఐ ఇలియాస్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



# ఆగస్టు 15 లోపు భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

## ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణారావు

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 25.మంగళవారం హైదరాబాద్ నుంచి సి.ఎస్ కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ లైన్ నుంచి అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కోండా సురేఖ హాజరయ్యారు. వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు.రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు మాట్లాడుతూ...2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు. పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జిలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు.పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మనకు లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. ప్రతి జిల్లా ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కో-ఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు. జూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రోక్యూర్ చేస్తున్నామని అన్నారు. ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు.రిటైల్ విక్రయాలను డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల షాప్ వద్ద ఎక్కడ కొరత రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు.లక్షా 25 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రస్తుత సంవత్సరం విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకో




వాలని సీఎస్ ఆదేశించారు. డెంగ్యూ, మల్లేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన కల్పన, పర్యవేక్షణ వంటి పలు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వల్నరబుల్ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు గల ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు. ఆన్ లైన్ నుంచి వీసి లో పాల్గోన్న ...అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గోన్నాలని అన్నారు. గతం కంటే మెరుగ్గా ప్రజల్లో వన మహోత్సవం కార్యక్రమం తీసుకుని వెళ్ళాలని, ప్రతి రోజూ ఒక్కో శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వసించాలని అన్నారు. జిల్లాలో వి.ఐ.పి పర్యటనల సందర్భంగా తప్పనిసరిగా మొక్కలు నాటేలా చూడాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పరిధిలో ఎత్తైన మొక్కలు నాటి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. అటవీ ప్రాంతంలో కోతులకు అవసరమైన పండ్ల మొక్కలను పెద్ద ఎత్తున బ్లాక్ ప్లాంటేషన్ పెంచాలని అన్నారు. జిల్లాలకు కేటాయించిన వన మహోత్సవం లక్ష్యాలను కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మాట్లాడుతూ..భూ భారతి సదస్సులలో 32592 అప్లికేషన్స్ వచ్చాయని అందులో 27223 ఆన్లైన్ అప్లోడ్ చేశామని, 7269 నోటీసులు జారిచేశామని పరిష్కారం సైతం వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. సీజనల్ వ్యాధుల గూర్చి ముందస్తు అధికారులకు దిశానిర్దేశం చేశామని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో వనమహోత్సవం కార్యక్రమంను చేపడుతున్నామని తెలిపారు.జిల్లా అటవీశాఖ అధికారి నిఖిత, జిల్లా అదనపు కలెక్టర్ లు చందర్, విక్టర్, హౌసింగ్ పీడీ జ్యోతి, డి ఎం అండ్ హెచ్ఓ, చంద్రశేఖర్, డిఆర్డిఓ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఫార్మసీ ఆఫీసర్ కు వీడ్కోలు సమావేశం

నిజాంసాగర్ ప్రజా జ్యోతి జూన్ 22కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ పి హెచ్ సి లో సేవలందిస్తున్న ఎండి ముజీబుద్దిన్ ఈ నెలలో పదవి విరమణ చేస్తున్నారు. ఆయన నిజామాబాద్ – బాల్కొండ ఫార్మసీ ఆఫీసర్ వర్క్ ఆర్డర్ కింద నిజాంసాగర్ పి హెచ్ సి లో సేవలందిస్తున్నారు. దీంతో మంగళవారం నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట అతిథి గృహంలోలో పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైల్ ఆఫీసర్ రిటైల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుందర్ రాజ్ హాజరయ్యారు. నిజాంసాగర్ పి హెచ్ సి డాక్టర్ రోహిత్ కుమార్, పుల్కల్ పి హెచ్ సి డాక్టర్ ఉమాకానాథ్ పెద్ద కొడప్గల్ పి హెచ్ సి డాక్టర్ రత్నం ఆయనకు సన్మానించి వీడుకోలు పలికారు. నిజాంసాగర్ పి హెచ్ సి సిబ్బంది, కామారెడ్డి జిల్లా ఫార్మసీ అధికారులు, వివిధ రిటైర్డ్ అధికారులు పాల్గొన్నారు.

## ఇప్పటి వరకు ట్రైలరే చూశారు..

కామారెడ్డి ప్రజాజ్యోతి టౌన్ జూన్ 24.జాతీయ మానవ హక్కుల కమిటీ కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు విలేకరుల సమావేశంలో జాతీయ మానవహక్కుల కమిటీ జిల్లా చైర్మన్ విజయ భాస్కరరావు. జిల్లా సహాయ కార్యదర్శి కటికం రాజిరెడ్డి మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం పహల్గామ్ లో భారతీయులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉగ్రవాదులకు భారతదేశ ఆర్మీ పౌరులు తగిన బుద్ధి చెప్పడం ఇంతవరకు కేవలం అది ట్రయల్ గా మాత్రమే చేయడం జరిగిందని భారతదేశ ఆర్మీ పౌరులు కేవలము ఉగ్రవాదులపైనే దాడి చేసి తగిన గుణపాఠం చెప్పడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా చైర్మన్ విజయ భాస్కరరావు, జిల్లా కన్వీనర్ రవీందర్ రెడ్డి. జిల్లా సహాయ కార్యదర్శి కటికం రాజిరెడ్డి జిల్లా మీడియా ఇన్చార్జ్ సంకి నారాయణ రాజంపేట మండల చైర్మన్ గండెం నాగభూషణం. పాల్వంచ మండల చైర్మన్ అంబాల రవి. పాల్గొన్నారు.





## రైతు సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

బోధన్ జూన్ 24.(ప్రజాజ్యోతి)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా ఎడపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక, జానకంపేట్ రైతు వేదికలలో కాంగ్రెస్ నాయకులు సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగా ఉన్న తెలంగాణలో 9 రోజుల్లో 70 లక్షల రైతుల ఖాతాల్లో 9 వేల కోట్ల రూపాయలను జమ చేసి రైతులకు పంట పెట్టుబడి సాయం అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని అన్నారు. అదే విధంగా బోధన్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గా సుదర్శన్ రెడ్డి గెలిచాక ప్రభుత్వ సహకారంతో పంట పొలాలకు రోడ్లు వేశారని గుర్తు చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని రైతు సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి, ఎంఎల్ఏ సుదర్శన్ రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కలకు రైతుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ పోల మల్కారెడ్డి,నాయకులు శంకర్ నాయుడు,ఎల్లయ్య యాదవ్,బొబ్బిలి శ్రీనివాస్,కామప్ప, పిస్కా గంగా ప్రసాద్, రాజ్ కుమార్, రంజిత్ రైతులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా న్యాయవాది గోవింద్ రావు జన్మదినం

కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 24:కామారెడ్డి ప్రముఖ సీనియర్ న్యాయవాది. పీ గోవింద్ రావు జన్మదిన వేడుకలు కామారెడ్డి బార్ అసోసియేషన్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు. తమ వద్దకు వచ్చే క్లైంట్లకు న్యాయం చేయాలని కోనియాడారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని న్యాయవాదులు తెలిపారు




## ఆర్థిక సహాయం

బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి 24 బీబీపేట మండల కేంద్రంలో పదవ తరగతి బ్యాచ్ మిత్రులు అందరూ కలిసి తమ మిత్రులు2007–2008 అనారోగ్య కారణంగా మరణించిన మ మిత్రులకు కందునూరి. సన్నిధి (అప్పాన) గోత్రాల. కనకరాజువేముల. పరశురాములు కు ఒక్కొక్కరికి 11 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అంద చేశారు. వారి పిల్లలకు ఎంతో కొంత సహాయం జరుగుతుందని భావించి ఇట్టి నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు.



# కుల బహిష్కరణ పై నిరాహార దీక్ష రెండవ రోజు



## రైతు భరోసా సంబరాలు

బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి జూన్ 24 బిబీపేట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలు చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుతారి రమేష్ మాట్లాడుతూ ఆకలి తీర్చే అన్నదాతలకు ఆర్థిక ధైర్యం ఇచ్చే ప్రజాపాలన దేశ చరిత్రలోనే మొట్టమొదటిసారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ప్రభుత్వం కేవలం ,9 రోజుల్లోనే 9,000 రైతు భరోసా డబ్బులు రైతులకు అందజేసిన ఏకైక ప్రభుత్వం మన రేవంతన్న ప్రభుత్వం అని కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల పాలిట వరమని ఎన్నో పథకాలను ప్రవేశపెడుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు లు మహమ్మద్ షబ్బీర్ అలీ పిలుపుమేరకు రైతు భరోసా సంబరాలు జరిపించామని తెలిపారు. అనంతరం టపాకాయలు కాల్చి సంబరాలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో బిబిపేట్ మండల కాంగ్రెస్ నాయకులు సుదారి రమేష్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు డైరెక్టర్ తోట రమేష్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లు గారి మహేష్, సీనియర్ నాయకులు సొసైటీ చైర్మన్ ఎదుల ఇంద్రసేనారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూమా గౌడ్ బాశెట్టి నాగేశ్వర్ మహమ్మద్ సలీం అంకన్న గారి నాగరాజుగౌడ్ తోట నర్సింలు పరకల రవి మ్యాదరి స్వామి మండలంలోని వివిధ గ్రామాల అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

కామారెడ్డిప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 24.కామారెడ్డి జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఎం రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా పోలీస్ కళ బృందం ప్రభుత్వ హైస్కూల్ మాచారెడ్డి లో ఎస్సై అనిల్ ఆధ్వర్యంలో మంగళవారం వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నిరాహారపై అవగాహన, రోడ్డు ప్రమాదాల నివారణ, డ్రంక్ అండ్ డ్రైవ్ సెల్ఫోన్ డ్రైవింగ్, మాదకద్రవ్యాలు, గంజాయి డ్రగ్స్ సేవించి యువత పెడదారి పడద్దని మహిళలకు చిన్న పిల్లలకు జరుగు అత్య నేరాలు, బాల్య వివాహాలు, చిన్నపిల్లలపై జరిగే నేరాల పట్ల భరోసా టీం అవగాహన కల్పించారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తమైతే 1098 కాల్ చేయాలని మొదలగు అంశాలపై అత్యవసర సమయంలో 100 డైల్ సైబర్ నేరాలు నియంత్రణ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఉపయోగపడుతుందన్నారు. మానవ అక్రమ రవాణా, సోషల్ మీడియాలో జరుగు నేరాలు సామాజిక అంశముల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెడ్ కానిస్టేబుల్ చౌకత్, ప్రధానోపాధ్యాయులు, పోలీసు బృందం హెచ్ సి ఎస్ రామంచ తిరుపతిలు విద్యార్థులు పాల్గొన్నారు.

### కుల బహిష్కరణ పై న్యాయ పోరాటానికి సిద్ధమైన జర్నలిస్టు

### బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

### తన కుటుంబానికి ఏదైనా అయితే గ్రామ పెద్దలే కారణం




బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 24. కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణ కేంద్రంలో ని ఎస్సీ వార్డులో శ్రీనివాస కళ్యాణమండపం వద్ద సీనియర్ జర్నలిస్టు నిరాహార దీక్షకు సిద్ధమయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి సంబంధించిన పొనాదిని ఒక వ్యక్తి కబ్జా చేసిన ఆ వ్యక్తిపై చర్యలు తీసుకోకపోవడం వెనుక అసలు కారణాలు ఏమాత్రం తెలియ రావడం లేదు తప్పు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత మున్సిపల్ శాఖ అధికారుల సైతం కార్యాలయలో ఫిర్యాదు చేసినప్పటికీ ఆ ఫిర్యాదుని నేటికీ పట్టించుకోకపోవడం వల్లే ఇదంతా జరిగిందని ఆ జర్నలిస్టు ఇందులో ఆ అధికారులకు ఏమైనా సంబంధం ఉందేమో అన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు అని ఆయన అన్నారు అక్రమంగా కబ్జా చేస్తున్న పనాది భూమిని ఓ వర్గం వారు కబ్జా దారునికి అమ్మడం ఎంతవరకు సబబు అసలు అమ్మే హక్కు వారికి ఎవరిచ్చారు అంతేకాకుండా కబ్జాదారునికి ఎటువంటి హాని కలిగిన సంబంధిత జర్నలిస్టు బాధ్యుడని రాతపూర్వకంగా రాసి ఇవ్వడం వెనుక ఆంతర్యం ఏమేమిటో తెలియడం లేదు దీంతో వీటన్నింటికీ ఈ జర్నలిస్టు అడ్డు పడుతున్నారని ఉద్దేశంతో కాలనీ పెద్దలు కుల బహిష్కరణలతో భయం భ్రాంతలకు గురి చేస్తున్నారు ఇది ఇప్పుడు జరిగిన విషయం కాదు గత నాలుగు నెలలుగా జర్నలిస్టు కుటుంబాన్ని అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తూ నే ఉన్నారు గతంలో కూడా ఇలాగే జరిగితే ఆ జర్నలిస్టు సైతం తన ప్రాణాన్ని తీసుకోవడానికి పాయిజన్ తాగి చనిపోవడానికి సిద్ధమయ్యారు ఏదో భగవంతుని పుణ్యమా అని బతికి తన బతుకు తాను బతుకుతుంటే వీడిని ఇలా వదులు పెడితే మన పనులు ఏ మాత్రం ముందుకు సాగవు అనే ఉద్దేశంతో నిన్న అనగా ఆదివారం గ్రామ పెద్దలందరూ కూర్చుండి గ్రామానికి సంబంధించిన ఆదాయ పత్రాలను సరిచూసుకొని చివరిగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఎవరైనా మేకల సాయిలు జర్నలిస్టుతో మాట్లాడకూడదు వాడి మంచి చెడులకు ఏ ఒక్కరు కూడా పాల్గొనకూడదు అని మిగతా సంఘ సభ్యులకు హుకుం జారీచేశారు దీంతో జర్నలిస్టు తీవ్ర మానసిక సభ కు గురయ్యారు ఒకవైపు అసలే తన పిల్లల చదువుల కోసం ఎక్కడ వేస్తే వాళ్ళ భవిష్యత్తు బాగుంటుందని ఆలోచిస్తున్న సందర్భంలో గ్రామ పెద్దలు ఇలాంటి హుకుం జారీ చేయడంతో పిల్లలు చదువుకోవడానికి భయపడుతున్నారు ఒకవేళ నా పిల్లలకి ఏదైనా అయితే దీనికి పూర్తిస్థాయి బాధ్యత గ్రామ కమిటీ పెద్దలే బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు తన సమస్యను పూర్తిగా పరిష్కారం అయ్యేంతవరకు అలాగే తనను బహిష్కరణకు ఆదేశాలు ఇచ్చిన వారందరిపై చట్టరీత్యా చర్యలు తీసుకునేంతవరకు నా యొక్క ఈ నిరాహార దీక్ష కొనసాగిస్తూనే ఉంటానాని తెలిపారు.

## వీడియో కాన్ఫరెన్స్ లో అధికారులు



బిబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జూన్ 24 బిబీపేట మండల కేంద్రంలోనీ రైతు వేదిక ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన రైతు భరోసా సంబరాల కార్యక్రమంలో భాగంగా మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ గారి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్. AEO మరియు సొసైటీ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు బిబిపేట్ మండల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుతారి రమేష్ మరియు కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు

## వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఎం ఎల్ ఏ పోచారం

### ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 24. బాన్సువాడ మండల కేంద్రంలోనీ తాడ్కోల్ రైతు వేదిక ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన రైతు భరోసా సంబరాల కార్యక్రమంలో ఎం ఎల్ ఏ పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారులు ఏఈఓ సొసైటీ చైర్మన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు బాన్సువాడ మండల్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి కట్టుబడ్డాం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్నాగి

రెడ్డిపేట్,జూన్24(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ అన్నారు.మంగళవారం మండలంలోని పోచారం గ్రామంలో మండల నాయకులతో కలిసి రైతు భరోసా నిధుల జమా పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతు ప్రభుత్వం అని తెలంగాణలో వ్యవసాయం దండుగ కాదు.. పండుగ చేయాలన్న లక్ష్యంతో రికార్డు స్థాయిలో 9 రోజుల్లో పెట్టుబడి సాయంగా దాదాపు 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేసి రికార్డు సృష్టించిందన్నారు. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు .ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా డీసీసి అధ్యక్షులు కైలాష్ శ్రీనివాస్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి,రామచంద్ర రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి దీవిటి కిష్టయ్య, పోచారం గ్రామ అధ్యక్షడు కిరణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ శ్రీరాం గౌడ్,మైనారిటీ అధ్యక్షులు ఇమాం,ఎల్లారెడ్డి నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్,నాయకులు సురేందర్ గౌడ్,సంతోష్ కుమార్,సాయాగౌడ్ సాయికుమార్ గౌడ్,మధు శివకుమార్,ఆరీఫ్,ఏఎంసీ డైరెక్టర్లు రవీందర్ రెడ్డి,నగేష్,వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించిన మంత్రి

నిజాంసాగర్ ప్రజా జ్యోతి జూన్ 23నిజాంసాగర్ ప్రాజెక్టును మంగళవారం తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రెడ్డి సందర్శించారు. ఎల్లారెడ్డి లోని నిర్మించిన నూతన బస్టాండ్ రంభోత్సవానికి విచ్చేసిన ఆయన ప్రారంభోత్సవం ముగించుకొని తిరుగు ప్రయాణంలో నిజాంసాగర్ ప్రాజెక్టును తిలకించారు. అనంతరం అధికారులకు నీటి వివరాలు ప్రాజెక్టు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్షి కాంతారావు, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఉన్నారు. ఈ సందర్భంగా పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఆయనకు పుష్పగుచ్చం అందజేశారు. మండల కాంగ్రెస్ నాయకులు యువకులు కార్యకర్తలు ఉన్నారు.

## ట్రేడ్ లైసెన్స్ లు తీసుకోవాలని నోటీసులు



నాగిరెడ్డిపేట్,జూన్24(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని మాంసం విక్రయదారులు ట్రేడ్ లైసెన్స్ లేకుండా మాంసం విక్రయించద్దని పంచాయితీ కార్యదర్శి కిష్టయ్య అన్నారు. మంగళవారం మాంసం దుకాణదారులకు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్బంగా మాంసం దుకాణదారులు ట్రేడ్ లైసెన్స్ లేకుండా మాంసం విక్రయించద్దని, గ్రామ పంచాయతీ నుండి ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని మాంసం విక్రయ దారులకు నోటీసులు జారీ చేశారు.ట్రేడ్ లైసెన్స్ తీసుకోని యెడల అట్టి దుకాణాలను సీజ్ చేస్తామని ఆయన తెలిపారు.

## రైతు వేదికలో రైతు భరోసా సంబరాలు..

★ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం
★ సీఎం వీడియో కనిపిస్తున్న వీక్షిస్తున్న రైతులు

నిజాంసాగర్ ప్రజా జ్యోతి జూన్ 23నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట లో గల రైతు వేదికలో రైతులు రైతు భరోసా సంబరాలు నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు చిత్రపటాలకు రైతులతో కలిసి పిట్లం మార్కెట్ కమిటీ చీకోటి మనోజ్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ తో కలిసి పాలాభిషేకం చేశారు. నిజాంసాగర్, మహ్మద్ నగర్ మండలంలోని అచ్చంపేట, గాలిపూర్ రైతు వేదికలో మంగళవారం రైతు భరోసా విజయోత్సవం కార్యక్రమం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌ను మండలాలకు చెందిన ఆయా గ్రామాల రైతులు వీక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల ఎంపీడీవోలు గంగాధర్, అనిత, వ్యవసాయ అధికారులు నవ్య, ఏఈఓ స్వర్ణలత, మధుసూదన్ రావు, సాగర్, పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, మహమ్మద్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత

మాచారెడ్డి ప్రజాజ్యోతి జూన్ 24.మాచారెడ్డి మండల కేంద్రం చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి జి రాజేందర్ విజయ, దంపతులు హైదరాబాదు వాస్తవ్యులు తమ వంతు సహాయంగా Rs 10116/- విరాళముగా ఆలయ కమిటీ చైర్మన్ శనిగరం కమలాకర్ రెడ్డి కి అందజేశారు. అనంతరం ఆలయం తరపున దాతలకు సన్మానం చేయడం జరిగినది. కార్యక్రమంలో చైర్మన్ కమలాకర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ సంతోష్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు,






# ఎల్లారెడ్డిలో బస్ డిపో

**మంజూరుకు కృషి చేస్తా..!**

**ఎన్నో ఆర్థిక ఇబ్బందులున్నా...ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతను ఇస్తాం..**

**ఎల్లారెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యేలు మదన్ మోహన్ రావు, లక్ష్మీకాంతరావులతో కలిసి ఆర్టీసీ బస్టాండ్ ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

ఎల్లారెడ్డి, జూన్ 24 (ప్రజా జ్యోతి ) గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక విధ్వంసం నుంచి తేరుకొని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ ను స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్షి కాంతారావులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని ఆర్థికం గాధోగాతి పాలు చేసి వెళ్లారని, ప్రస్తుతం ఇందిరమ్మ పాలన వచ్చాక రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు మెల్లమెల్లగా చక్కదిద్దుకుంటూ వస్తున్నామన్నారు. క్రమంలోనే గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. గత ప్రభుత్వంలో ఆర్టీసీ ఉంటుందో ఊడుతుందో తెలియని పరిస్థితి నెలకొందని, కానీ తాము అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో మహిళల కోసం ఆర్టీసీ ఆధ్వర్యంలో మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. దీనివల్ల ఆర్టిసి బస్సుల్లో ఎక్కే ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరగడంతో పాటు సంస్థకు ఎంతో లాభదాయకంగా ఉందన్నారు. గత తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ ఎంతో కీలక పాత్ర పోషించిందని, ఆర్టీసీ అప్పటి తెలంగాణ ఉద్యమ బందులో పాల్గొని ఉద్యమం విజయవంతం కావడానికి తోడ్పాటు చేసిందన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం వచ్చిన తర్వాత నూతనంగా ములుగు, పెద్దపల్లి జిల్లా కేంద్రాల్లో బస్సు డిపోలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పాలనకు కట్టుబడి ఉందన్నారు. ఇందులో భాగంగానే ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ, సన్న బియ్యం పంపిణీ, ఉచిత విద్యుత్, ఉద్యోగాల కల్పన, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల మంజూరు, రాజీవ్ యువ వికాసం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో అప్పటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలను ముఖ్యంగా కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీని ఒప్పించి తెలంగాణ ఇచ్చేందుకు కృషి చేశానన్నారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం విషయంలో తనను ఎన్నోసార్లు కలిసి నిధుల మంజూరు కోసం విన్నవించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నాడని కొనియాడారు. అతడి కోరిక మేరకు సీఎం రేవంత్ రెడ్డి, ఆర్టీసీ ఉన్నతాధికారులతో మాట్లాడి నూతన బస్ డిపో మంజూరుకు కృషి చేస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. అలాగే ఎల్లారెడ్డి బస్టాండ్ కు అవసరమైన రూట్లలో నూతన బస్సులను మంజూరు చేయాలని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ను ఆదేశించారు.

అంతకుముందు మంత్రి, ఎమ్మెల్యేలు, ఇతర అధికారులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ ఎల్లారెడ్డి ప్రజల చిరకాల కోరిక అయిన నూతన బస్టాండ్ నిర్మాణం ఈరోజు ప్రారంభించడం తన జీవితంలో మర్చిపోలేని రోజు అన్నారు. నూతన బస్టాండ్ నిర్మాణం పూర్తి చేయడానికి తాను ఎన్నో సార్లు డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్కను, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని కలిసి విన్నవించడం జరిగిందన్నారు. వారి కృషి మేరకు బస్టాండ్ నిర్మాణానికి అవసరమైన నిధులను విడుదల చేసి ఎల్లారెడ్డి ప్రజల చిరకాల కోరికను నెరవేర్చడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణ ప్రజల తరపున సీఎం రేవంత్ రెడ్డికి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పేదోడి ఎయిర్పోర్ట్ అయిన ఆర్టీసీ బస్టాండ్ లేక గత కొన్నాళ్లుగా స్థానిక ప్రజలు ఎన్నో అవస్థలు పడ్డారని ఎండకు ఎండి, వానకు తడిసి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇది చూసి చలించిపోయిన తాను బస్టాండ్ నిర్మాణానికి కంకణం కట్టుకొని నిధులను సాధించానని తెలిపారు. అంతేగాక గమ్యం మొబైల్ యాప్ తో స్థానిక బస్టాండ్ ను అనుసంధానం చేసి ఏ బస్సులు ఏ టైం లో వస్తాయో యాప్లో చూసుకునే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇక్కడి ప్రజల చిరకాల కోరిక అయిన ఆర్టీసీ బస్ డిపోను మంజూరు చేసి స్థానిక ప్రజలను ఆదుకోవాలని ఆయన మంత్రిని కోరారు. అప్పటి తెలంగాణ ఉద్యమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ ఎంపీగా ఉండి ఎన్నో ఉద్యమాల్లో పాల్గొని కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే కొనియాడారు. మంచి కమిట్మెంట్ ఉన్న నాయకుడు మంత్రి పొన్నం ప్రభాకర్ అని అభినందించారు.

ఈ కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్యాంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర, స్థానిక డిఎస్పి శ్రీనివాసరావు, ఆర్టీసీ, మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, పోలీసు, రవాణా, తదితర శాఖల అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, స్థానిక మండల పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా, పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్లు కుడుముల సత్యనారాయణ, పద్మ శ్రీకాంత్, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సింధూర పూజలు

రామారెడ్డి జూన్ 24 (ప్రజా జ్యోతి)రామారెడ్డి మండల కేంద్రంలోని ఇసన్న పల్లి-రామారెడ్డి గ్రామాలలో వెలిసిన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా స్వామివారికి ఘనంగా సింధూర పూజలను ఆలయ కమిటీ వారు, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ గంజి సతీష్ గుప్తా నిర్వహించారు. తదుపరి ఆలయ ప్రాంగణంలో నిత్య అన్నదానాన్ని నిర్వహించారు. ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, ఈవో ప్రభు గుప్తా , మాజీ చైర్మన్



గంజి సతీష్ గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్ ,బిఆర్ఎస్ నాయకులు నారాయణరెడ్డి,అసిస్టెంట్ నాగరాజు , భాను, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

